TIMES OF VARTHA (05-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/5/2025 6:45 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ సోమవారం, 05 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 273 పేజీలు 08 వెల : 6/-




## డిగ్రీ పరీక్షలు చేపట్టకపోవడం ప్రభుత్వ అసమర్థత

### రేవంత్‌వి గాలి మాటలు: హరీశ్‌రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్రంలోని కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు యూనివర్సిటీల పరిధిలో ఏప్రిల్‌లో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను నేటికీ చేపట్టకపోవడం ప్రభుత్వ అసమర్థతేనని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించరా? అని ఆదివారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ పథకాన్ని మరుగునపడేలా చేసిందన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని అసెంబ్లీలో చెప్పిన మాటలు గాలి మాటలయ్యాయని విమర్శించారు. రెండు నెలల్లో మొత్తం బకాయిలు చెల్లిస్తామని, కళాశాల యాజమాన్యాలకు ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ నీటిమూటగా మారిందన్నారు. పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. సకాలంలో పరీక్ష నిర్వహించక పోవడంతో పీజీసెట్, లాసెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారన్నారు.

## అకాల వర్షం... అన్నదాత ఆగం...

- సర్కారు నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఈదురుగాలులు, వడగండ్లతో భారీ వర్షం
- చేతికొచ్చిన పంట కండ్ల ముందే కొట్టుకుపోయిన దైన్యం
- నేలకొరిగిన విద్యుత్తు స్థంబాలు, ఎగిరిపడిన పైకప్పులు
- పిడుగుపాటుతో ఓ మహిళ మృతి.. ఐదుగురికి గాయాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షం అన్నదాతను నిండా ముంచింది. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలో ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన వర్షానికి చేతికొచ్చిన పంట నేలవాలింది. నిమ్మ, బత్తాయి, మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి ఉంచిన ధాన్యం తడిసింది. కొన్నిచోట్ల తమ కండ్లముందే ధాన్యం కొట్టుకుపోయింది. ఈదులుగాలులకు ఇండ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. మెదక్ జిల్లాలో కల్లాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం చేసిన కష్టం ఒక్క వానతో నీటిపాలు అయ్యింది. సిద్దిపేట, రామాయంపేట మార్కెట్ యార్డుల్లో ధాన్యం వర్షం పాలైంది. వర్షం నీటిలో వడ్లు కొట్టుకుపోయాయి. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. సిద్దిపేట జిల్లాలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి ఎంఎన్ఆర్ పౌల్ట్రి రేకులు కొట్టుకుపోయాయి. చేగుంటలో ప్రధాన రహదారిపై చెట్టు కొమ్మ విరిగిపడింది. సిద్దిపేట జిల్లా కొండపాక, కుకునూర్‌పల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. కొండపాక టోల్ ప్లాజావద్ద పైకప్పు కూలడంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సిద్దిపేట, రామాయంపేట మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసింది. వర్షపు నీటిలో వడ్లు కొట్టుకుపోయాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంతోపాటు లింగంపేట, బీబీపేట్, తాడ్వాయి, గాంధారి, ధర్పల్లి, సిరికొండ భారీ వర్షం కురిసింది. తుజాల్‌పూర్, యాడారం, బీబీపేట, మాందాపూర్, జనగామ, భవానీపేట, ధర్పల్లి మండలంలో మామిడికాయలు నేలరాలాయి. జిల్లా కేంద్రంతోపాటు లింగంపేట మండలం భవానీపేట కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో మక్కజొన్న కొట్టుకుపోయింది. మాందాపూర్‌లో విద్యుత్తు స్థంబాలు నేలకొరగడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది.

### ఆరబోసుకున్న ధాన్యం వర్షంపాలు..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం ఉదయం కురిసిన వర్షం అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చింది. అశ్వాపురం, మధిర, దమ్మపేట మండలాల్లో నష్టం అధికంగా ఉన్నది. పలుగ్రామాల్లో రైతులు ఆరబోసుకున్న ధాన్యం తడిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లోని ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. ధాన్యం కొనుగోలులో సర్కారు నిర్లక్ష్యంతో కాంటాలు కాకపోవడంతో ధాన్యం తడిసింది. అశ్వాపురం మార్కెట్‌యార్డులోని ధాన్యం డ్రైనేజీలో కొట్టుకుపోయింది.

## 1 పరుగు తేడాతో రాయల్స్‌పై గెలుపు

### ఛేదనలో రియాన్ పరాగ్ పోరాటం వృథా

### కోల్‌కత 206/4, రాజస్థాన్ 205/8



కోల్‌కత : ఆఖరు ఓవర్ థ్రిల్లర్‌లో మరోసారి రాజస్థాన్ రాయల్స్ బోల్తా పడింది. ఈడెన్‌గార్డెన్స్‌లో ఆదివారం కోల్‌కత నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లో చివరి బంతికి రనౌట్‌తో 1 పరుగు తేడాతో రాయల్స్ ఓటమి చవిచూసింది. 207 పరుగుల ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 205 పరుగులే చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (95, 45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగినా..కోల్‌కత బౌలర్లు వరుణ్ చక్రవర్తి (2/32), మోయిన్ అలీ (2/43), హర్షిత్ రానా (2/41) కీలక వికెట్లతో కోల్‌కతను ముందంజలో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ అండ్రీ రసెల్ (57 నాటౌట్, 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపులతో 206 పరుగుల భారీ స్కోరు చేసింది. రఘువంశీ (44), రహానె (30), గుర్బాజ్ (35) రాణించారు. అండీ రసెల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 12 మ్యాచుల్లో రాజస్థాన్‌కు ఇది తొమ్మిదో పరాజయం కాగా.. కోల్‌కత 11 మ్యాచుల్లో ఐదో విజయం నమోదు చేసింది.

పరాగ్ మెరిసినా : రాజస్థాన్ రాయల్స్‌కు ఛేదన కలిసి రావటం లేదు. అలవోకగా గెలిచే మ్యాచుల్లో సైతం చేజేతులా ఓటమిపాలైన రాయల్స్ ఆదివారం ఈడెన్‌గార్డెన్స్‌లో అదే తడబాటు పునరావృతం చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (95) ఛేదనలో చెలరేగినా.. రాయల్స్ ఉత్కంఠ మ్యాచ్‌లో 1 పరుగు తేడాతో ఓటమిపాలైంది. టాప్ ఆర్డర్‌లో యశస్వి జైస్వాల్ (34, 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) మెరిసినా.. వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోర్ (0) విఫలమయ్యారు. మిడిల్ ఆర్డర్‌లో ధ్రువ్ జురెల్ (0), వానిందు హసరంగ (0)లను వరుణ్ చక్రవర్తి ఒకే ఓవర్లో డగౌట్‌కు చేర్చాడు. అయినా, షిమ్రోన్ హెట్‌మయర్ (29, 23 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్)తో కలిసి రియాన్ పరాగ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. మోయిన్ అలీ ఓవర్లో వరుసగా ఐదు సిక్సర్లు సహా తర్వాతి ఓవర్లో వరుణ్ చక్రవర్తిపై సిక్సర్‌తో.. వరుసగా ఆరు సిక్సర్లు బాది రాయల్స్‌ను రేసులోకి తీసుకొచ్చాడు. 45 బంతుల్లోనే 95 పరుగులు పిండుకున్న పరాగ్ నిష్క్రమణతో రాయల్స్ కథ మొదటికొచ్చింది. ఆఖరు ఓవర్లో 22 పరుగులు అవసరం కాగా.. జోఫ్రా ఆర్చర్ (12), శుభమ్ దూబె (25 నాటౌట్, 14 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) 20 పరుగులు చేశారు. ఆఖరు బంతికి రెండు పరుగులు చేసినా మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లేది. కానీ ఆర్చర్ రనౌట్‌తో ఒక్క పరుగు తేడాతో రాజస్థాన్ ఓటమి పాలైంది.



## బీఆర్ఎస్ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించింది

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ా% గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## 'అందం హిందోళం.. వ్యవసాయం గందరగోళం'

- అక్కరకు రాని అందాల పోటీలకు రూ. 200కోట్లు
- ధాన్యం కొనే దిక్కు లేక రోడ్లపాలైన రైతులు
- అది బ్యూటీ కాంటెస్ట్ కాదు, కాంగ్రెస్ లూటీ కాన్సెప్ట్
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి కామెంట్స్

2లో..



## కఠినంగా నీట్ ప్రశ్నాపత్రం

- జెఇఇ అడ్వాన్స్‌డ్ తరహాలో ఫిజిక్స్ ప్రశ్నలు
- కెమిస్ట్రీ ప్రశ్నలూ కష్టంగానే ఇంత కఠినంగా ఎప్పుడూ ప్రశ్నలు రాలేదంటున్న విద్యార్థులు, సబ్జెక్టు నిపుణులు
- నీట్‌లో ఈ సారి కటాఫ్ తగ్గే అవకాశం
- ప్రశాంతంగా ముగిసిన పరీక్ష

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆదివారం దేశవ్యాప్తంగా జరిగిన నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యుజి (నీట్ యుజి 2025) ప్రశ్నాపత్రం కఠినంగా ఉందని విద్యార్థులు,నిపుణులు పేర్కొన్నారు. దేశంలో వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ యుజి పరీక్ష విధానం అమలులోకి వచ్చిన తర్వాత ప్రశ్నాపత్రం ఇంత కఠినంగా ఎప్పుడూ లేదని నిపుణులు చెబుతున్నారు. ఫిజిక్స్ విభాగం కఠినంగా ఉండగా, కెమిస్ట్రీ విభాగం కొంచెం కష్టంగా ఉందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ తరహాలో ఫిజిక్స్ ప్రశ్నలు రావడంతో సమాధానాలు

మిగతా 7లో..

TIMES OF VARTHA (05-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/5/2025 6:45 AM Page 2



## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించగా వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి,భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూమికి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొన బడిందని అన్నారు.ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ,ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు.మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు.ప్రభుత్వ సంకల్పానికి మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య,బీసీ సంఘాల ప్రతినిధులు,శాఖల అధికారులు పాల్గొన్నారు.

## “అందం హిందోళం - వ్యవసాయం గందరగోళం”

- అక్కరకు రాని అందాల పోటీలకు రూ. 200కోట్లు
- ధాన్యం కొనే దిక్కు లేక రోడ్లపాలైన రైతులు
- అతివల సౌందర్యం అభివృద్ధికి పెట్టుబడి అనడం సిగ్గుచేటు
- అది బ్యూటీ కాంటెస్ట్ కాదు, కాంగ్రెస్ లూటీ కాన్సెప్ట్
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి కామెంట్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఖాళీ ఖజానా అంటూ పదేపదే పేద ఏడ్పులు ఏడ్చే కాంగ్రెస్ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీల కోసం అందగత్తెలకు రెడ్ కార్పెట్ పరుస్తూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతల చేతికి సున్నం పెట్టడం దుర్మార్గమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. సర్కారు పెద్దలకు అందం హిందోళం కాగా రాష్ట్రంలో వ్యవసాయం గందరగోళంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కొనే దిక్కు లేక రోడ్లపాలైన రైతులను పట్టించుకోకపోవడం విచారకరమని ఆయన ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాలు అలంకార ప్రాయం. రైతులకు కనిపించని అధికారుల దర్శనభాగ్యం. తూకం వేయడానికి కాంటాలు, కొన్న ధాన్యం తరలించడా నికి లారీలు లేని పరిస్థితి. పైగా ఇది ప్రజాపాలనంటూ కాంగ్రెస్ నీతులు చెబుతోంది అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఒక్క మాటలో చెప్పాలంటే గన్నీ బ్యాగ్ లకే గతిలేదు, రేవంత్ సర్కార్ కు మతిలేదు అని ఆయన ఎద్దేవా చేశారు. రైతు భరోసా రాక రైతులు నానా పాట్లు పడుతుంటే ఏ మాత్రం అక్కరకు రాని అందాల పోటీలు నిర్వహించ డానికి రూ. 200కోట్లు ఖర్చు పెట్టడం ప్రభుత్వ తిరోగమన విధానాలకు పరాకాష్ట అని ఆయన విమర్శించారు. అతివల సౌందర్యం పెట్టుబడిగా తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెంచి అభివృద్ధి చేస్తామనడం సిగ్గుచేటు అని ఆయన దుయ్యబట్టారు. అది బ్యూటీ కాంటెస్ట్ కాదు, కాంగ్రెస్ లూటీ కాన్సెప్ట్ అని ఆయన ఆరోపించారు.ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ హింసారాజ్యం వద్దేవద్దు. పదేండ్ల పాలనలో వ్యవసాయానికి స్వర్ణ యుగం తెచ్చి రైతును రాజును చేసిన కేసీఆర్ రాజ్యమే ముద్దు అని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ముక్తకంఠంతో కోరుకుంటున్నదని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరుకానున్న కవిత దంపతులు
- విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన సిబిఐ కోర్టు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించ నున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొన డానికి ఎమ్మెల్సీ కవిత అనిల్ దంపతులు ఈ నెల 16న అమెరికాకు బయలు దేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే,ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అను మతిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

## నీట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ సాయి చైతన్య

- పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్ష నిర్వహణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, గిరిరాజు ప్రభుత్వ కాలేజీ పీజీ బ్లాక్ లను పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య బందోబస్త్ ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష సరళి పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసామని తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని,పోలీసు అధి కారులకు,సిబ్బందికి సూచించారు.అందరు బాధ్యతగా పని చేయాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జే. ఎమ్. శ్రీనివాస్, పీజీ బ్లాక్ ఇంచార్జి డిప్యూటీ సీఎస్ డాక్టర్ కె. రంజిత, టౌన్ 3 పోలీస్ స్టేషన్ ఎస్సై హరిబాబు తదితరులు ఉన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రియదర్శిని అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడం పట్ల న్యాయ వాద పరిషత్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ సంతాపాన్ని తెలిపారు. ఆమె మృతి రాష్ట్ర న్యాయ వ్యవస్థకు తీరని లోటని, అంచెలం చెలుగా ఎదుగుతూ హైకోర్టు న్యాయ మూర్తి న్యాయ సేవలు బలోపేతం కోసం కృషి చేశారని పేర్కొన్నారు.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులతో పాటు తల్లితండ్రులపై ఉంది

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఎస్ఎస్సి స్టేట్ టాపర్ క్రితికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా కృషి చేయడంలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులపై బాధ్యత ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. 2024 - 25 విద్యాసంవత్సర 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ స్టేట్ బెస్ట్ మార్కులు 596/600 సాధించిన కాకతీయ ఓలంపియాడ్ పాఠశాల విద్యార్థిని ఎస్. క్రితి ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, జిల్లాకు, కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆశీర్వదించారు. పరీక్షల్లో తక్కువ మార్కులు సాధించి ఫెయిల్ అయిన విద్యార్థుల్లో మనోస్త్థైర్యం నింపాలని, వారిని మానసిక ఆందోళనకు గురికాకుండా విజయం దిశగా అడుగులు వేసేలా ఉపాధ్యాయులు, తల్లి, తండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులతో పాటు తల్లితండ్రులపైనా ఉందని గుర్తుచేశారు. ధన్పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న వారిలో ఈ సంవత్సరం పదోతరగతి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉండటం సంతోషంగా ఉందన్నారు. పేద విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రంలో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. రామోజీ రావు, కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపల్ వొజ్జాల రణదీష్ శర్మ, డాక్టర్ రాఘవేంద్ర చిద్రవార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, క్రితి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ శ్రీరస్తు శిక్షణ సదస్సు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరస్తు అధ్యక్ష కార్యదర్శుల శిక్షణ సదస్సు విజయవంతంగా ముగిసింది. బర్దిపూర్ లోని హోటల్ శ్రీకృష్ణలో ఈ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రోటరీ డిస్ట్రిక్ట్ 3150 రీజన్ పరిధిలోని 29 క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు మొత్తం 70 మంది ఈ శ్రీరస్తు శిక్షణ సదస్సులో పాల్గొన్నారు. ఇందులో భాగంగా రెండు రోజులపాటు నిర్వహించిన ఈ సెమినార్ ద్వారా రాబోయే నాయకులు రోటరీ మూల్యాలు, విధులు, నాయకత్వ శక్తిని బలపరుచుకునే అవకాశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన 3150 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి ఈ శిక్షణలో అందించారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను మన నాయకత్వ పయనానికి ఒక శుభారంభం కావాలని ఆకాంక్షించారు. క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఇంత మంచి ఆతిథ్యాన్ని కల్పించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అతిధులను రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాచకొండ గౌరీ శంకర్, ప్రోగ్రాం కన్వీనర్ రంజిత్ సింగ్ ఠాకూర్, సభ్యులు సృజన్ రెడ్డి, న్యాలం గిరీష్ కుమార్, మంచి కట్ల ప్రేమ్ కుమార్, గంజి రమేష్, ఔసల మనోహర్, సూర్య ప్రకాష్, రాంప్రసాద్, డాక్టర్ అనంత్ కులకర్ణి, ఎల్లంకి రాజశేఖర్, వనమాల మదన్, కస్ప సంపత్, దండు గోవర్ధన్, లస్కర్ శంకర్, అల్లాడి నాగరాజ్, ఎం. శ్రీనివాస్ కోటగిరి చంద్రశేఖర్, రేణుకింది శ్రీనివాస్, డాక్టర్ వినోద్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పోలీసు సిబ్బంది కోసం నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు.నిజామాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్లో ఉచిత కంటి పరీక్షల క్యాంప్ ను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ హైదరాబాద్,శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పిసాయి చైతన్య,ఫినిక్స్ ఫౌండేషన్ డైరెక్టర్ చుక్కపల్లి అవినాష్ హాజరయ్యారు.ముందుగా ఉచిత కంటి పరీక్షల క్యాంప్ ను జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భముగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు డ్యూటీ నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యం పై అవగాహన ఎంతో ముఖ్యమని,సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రస్తుత పరిస్థితులలో కంటి వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని,ప్రతీ ఆహరం తీసుకోవాలని, 2020 రూల్స్ ప్రకారం అనునిత్యం కంప్యూటర్స్,సెల్ ఫోన్స్ చూసేవారికి ప్రతీ 20 నిమిషాలకు 20 సెకండ్ల వరకు కంటికి విరామం ఇవ్వాలని, ప్రతీ ఒక్కరు 6 నెలలకు ఒక్కసారి కంటి పరీక్షలు తప్పనిసరిగ్గా చేయించుకోవాలని,దానివలన కంటి పరీక్షలు మెరుగు పడుతుందన్నారు.ఈ ఉచిత కంటి పరీక్షల క్యాంప్ లో విజన్ చెకప్, రిఫ్రాక్షన్, క్యాట్రాక్ట్ ఎవా ల్యూయేషన్,రెటినా ఎవాల్యూయేషన్, కంటి డ్రైనెస్ పరీక్షలు నిర్వహిస్తారని చేసుకోవాలని తెలియజేశారు. మందులు వాడే కంటే ముందుజాగ్రతలు తీసుకోవడం మంచిదనిన్నారు.ఇలాంటి క్యాంప్ ల ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని,ఈ క్యాంప్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు నిర్వహిస్తారన్నారు.దీనిని ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గల సిబ్బంది,పోలీస్ కార్యలయం సిబ్బంది,పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది,హోమ్ గార్డ్సు,కుటుంబ సభ్యులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ శిబిరంలో సుమారు 450 మంది సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు కంటి పరీక్షలు సద్వినియోగపర్చుకున్నారు.ఈ కార్యాక్రమంలో ప్రొబేషనర్ ఐ.పి.యస్ సాయికిరణ్, అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) కె. రామచందర్ రావ్,బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్, అడ్మిన్ ( ఎ.సి.పి ) మస్తాన్ అలీ, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ ), సతీష్ (వెల్ఫేర్) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ, శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ కంటి వైద్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
05-05-2025


# జాతీయ అవార్డు అందుకోనున్న పిడిజి రవి వడ్లమానికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ డిస్టిక్ 3150 పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి వడ్లమాని ఈనెల 13న రాష్ట్రపతి అవార్డును అందుకోనున్న సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో శ్రీరస్తు అధ్యక్ష కార్యదర్శుల శిక్షణ సదస్సు శ్రీకృష్ణ హోటల్ బర్దిపూర్ లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ప్రతిష్టాత్మకంగా హోస్ట్ గా ఉండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రీసన్ నుంచి 29 క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు 70 మంది పాల్గొన్నారు. శ్రీరస్తు అధ్యక్ష కార్యదర్శుల శిక్షణ సదస్సు కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆతిథ్యం ఇవ్వడం ఎంతో గౌరవంగా ఉందని క్లబ్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడీజీ రవి వడ్లమాని పేరు ప్రత్యేకంగా చెప్పకుండా ఉండలేనని,ఆయన నాయకత్వం విజన్, ఆయన చేసే పెద్ద ప్రాజెక్ట్స్ పై నిబద్ధత ఎంతో మందికి ప్రేరణ, ఆయన చూపించిన దిశ మన స్ఫూర్తికి ప్రతీక, డాక్టర్ రవి వడ్లమానికి మే 13వ తారీఖున రాష్ట్రపతి అవార్డు కుంటున్న సందర్భంగా ఆయనకు క్లబ్బు ఘనంగా సన్మానించారు. ఈ అవకాశాన్ని మాకు కల్పించిన జిల్లా ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ శరత్ చౌదరి గవర్నర్, డిస్టిక్ లెర్నింగ్ ఫెసిలిటేటర్ పి డి జి తల్లా రాజశేఖర్ రెడ్డి, డిస్టిక్ సెక్రెటరీ మల్లిక్, అనిత, బిబో శ్రీనివాస్, సింగారావు సహకారానికి అందించి ఈ కార్యక్రమానికి హోస్ట్ గా ఇచ్చి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అధ్యక్ష కార్యదర్శుల కు మీరు ఇక్కడి అను భవాలను మీ మీ క్లబ్‌లకు తీసుకెళ్లి గొప్ప నాయకులుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మీ రోటరీ ప్రయా ణానికి ఒక శుభారంభంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాచకొండ గౌరీ శంకర్, ప్రోగ్రాం కన్వీనర్ రంజిత్ సింగ్ ఠాకూర్, మరియు సభ్యులు సృజన్ రెడ్డి, నాలం నాలం గిరీష్ కుమార్, మంచి కట్ల ప్రేమ్ కుమార్, గంజి రమేష్, ఔసల మనోహర్, సూర్య ప్రకాష్, రాంప్రసాద్, అనంత్ కులకర్ణి, ఎల్లంకి రాజశేఖర్, వనమాల మదన్, కస్ప సంపత్, దండు గోవర్ధన్, లస్కర్ శంకర్, అల్లాడి నాగరాజ్, ఎం. శ్రీనివాస్ కోటగిరి చంద్రశేఖర్, రేణుకింది శ్రీనివాస్, డాక్టర్ వినోద్ పవర్ ఇతరులు పాల్గొన్నారు.

## ఏఆర్పీ క్యాంప్ లో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 2009%-%10 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 15సంవత్సరాల తర్వాత పదో తరగతి విద్యార్థులంతా ఒక్కచోట కలిశారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.అనంతరం తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తమకు విద్యనందించిన ఉపాధ్యాయులను,తోటి మిత్రులను 15 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఉపాధ్యాయులు తమకు చక్కని బోధనతో పాటూ వారు చూపిన మార్గములో నడవడంతో ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్థిరపడినట్లు వారు పేర్కొన్నారు.

## 'చెరగని జ్ఞాపకాలకు పాతికేళ్ళు'

### ఘనంగా సి ఎస్ ఐ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చిన్ననాటి విద్యార్థి దశలో చదువుకున్న రోజులు పూర్తయి అప్పటి జ్ఞాపకాలు చెరగని రీతిలో పాతికేళ్లుగా చిగురిస్తూనే ఉన్నాయి. స్థానిక నిజామాబాద్ లోని కంటేశ్వర్ లో సి. ఎస్. ఐ. హై స్కూల్ 1999 - 2000 సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,రజతోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు హాజరై విజయవంతంగా వేడుకలు నిర్వహించు కున్నారు.ఈ సందర్భంగా గురువులకు ఘన సన్మానాలు చేసి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థిని, విద్యార్థులు తమ పదవ తరగతి జ్ఞాపకాలను నెమరు వేసుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పదవ తరగతి తర్వాత స్వర్గీయులైన విద్యార్థులకు, అదేవిధంగా గురువులను స్మరణ చేసుకొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయిలో రాణించినందుకు వీరికి విద్యాబుద్ధులు నేర్పినందుకు చాలా ఆనందంగా ఉందని, తమ పిల్లల్ని కూడా అదే విధంగా మంచి స్థాయిలో ఉండేందుకు అన్ని రకాల విద్యా సౌకర్యాలు, సరైన వసతులు కల్పించాలని తెలియజేసి దీవించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దయానంద్, అన్వర్, సురేష్, సదానంద్, శ్రీధర్, మహిపాల్, మహేందర్, ఉపాధ్యాయులు జీవన్, ఆల్ఫ్రెడ్ అరుణ్ కుమార్, వెంకట స్వామి, సోమేశ్వర్, తార స్వామి దాస్, లావణ్య, ఎలిజిబెత్ రాణి, రోజ్ లీనా, ప్రసూన లత, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు విచ్చేసిన జాతీయ రెడ్ క్రాస్ అవార్డీ, రోటరీ ఐకాన్ పీడీజీ డాక్టర్ రవి వడ్లమాని






### రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ డిస్ట్రిక్ట్ 3150 రోటరీ అంతర్జాతీయ నాయకుడు, రోటరీ మాంక్, రోటరీ జిల్లా 3150 సభ్యులకు గురువు, ఆత్మీయుడు డాక్టర్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ రవి వడ్లమాని నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేశారు. ఈనెల 13న రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ రెడ్ క్రాస్ అవార్డును అందుకోనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో గజమాల మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. వీరే కాకుండా వీరితోపాటు రోటరీ జిల్లా 3150 నకు 2027 - 2028 గాను గవర్నర్ గా ఎన్నుకోబడిన ఎమ్. హరిహర ప్రసాద్ ను సైతం ఈ సందర్భంగా సన్మానించారు. పోలియో మహమ్మారిని నిర్మూలన తోపాటు యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ లకు సహకారం.. రవి వడ్లమాని ఈ సందర్భంగా డాక్టర్ రవి వడ్లమాని మాట్లాడుతూ రోటరీ ఆధ్వర్యంలో గత 120 సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయిలో పోలియో మహమ్మారిని నిర్మూలించడమే కాకుండా యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ లకు సహకారంగా ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 200 దేశాలకు పైగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను ప్రజలకు సహకారాలు అందిస్తుందన్నారు. ఇంతే కాకుండా గత 85 సంవత్సరాలకు పైగా రోటరీ 3150 ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర, ట్విన్ సిటీస్ ప్రాంతాలలో క్లబ్స్ వారి వారి కార్యచరణలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీనికి సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో పర్యావరణం, ఆరోగ్యాలకు సంబంధించి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికను రూపొందించామన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వనికి కూడా సహకారాలు అందించి ప్రజలకు మేలు జరిగేటట్లు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమని సతీమణి పి డి జి విజయలక్ష్మిని సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడిజిలు డీ. కే. ఆనంద్, టివిఆర్ మూర్తి, ఎన్. వీ. హనుమంత్ రెడ్డి, కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, కార్య నిర్వహణ అధికారి శ్రీకాంత్ జవహర్, బెజ్జగం అశోక్, ధర్మపురి సురేందర్, గోపాల్ రెడ్డి, డాక్టర్ పి. వి. కృష్ణమూర్తి, జ్ఞాన ప్రకాష్, జితేంద్ర మలాని, చిలక ప్రకాష్, రాజ్ కుమార్ సుబేదార్, దర్శన్ సింగ్ సోఖీ, ధన్పాల్ శ్రీనివాస్, బాబురావు, ఇందూర్ శ్రీనివాస్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా బాలికల జట్టుకు స్టేట్ లెవెల్ సాఫ్టాల్ ఛాంపియన్షిప్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాలికలు రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. ఈనెల 2 నుంచి 4 వరకు వివేకానంద స్టేడియం జగిత్యాల జిల్లాలో 11వ రాష్ట్ర జూనియర్ బాలికల చాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా జట్టు ఫైనల్ మ్యాచ్ లో సిద్దిపేట జట్టు తో తలపడి 1 - 0 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కే. శోభన్ బాబు, తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ లు విచ్చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ విజేతలుగా నిలిచిన జిల్లా బాలికల జట్టును అభినందించారు. జిల్లా జట్టుకు ఈ. నరేష్, ఎం. సుజాత, జి. వినయ్ తిరుపతి కోచ్ మేనేజర్లుగా వ్యవహరించారు.

## శ్రీ గణపతి అన్నపూర్ణ సమేత శివలింగ నంది నాగదేవత విగ్రహ ప్రతిష్టాప మహోత్సవం.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రంలో, శ్రీ గణపతి,అన్నపూర్ణ సమేత, శివగంగ, నంది, నాగదేవత విగ్రహ ప్రతి ష్టాపన, మహోత్సవాలు రేపటినుండి అనగా మంగళవారం 06.05. 2025. నుండి 08. 05. 2025 గురువారం వరకు నిర్వహించబడతాయని మహేశ్వరీ సంఘ సభ్యుల కమిటి తెలియ జేసింది.మంగళవారం ఉదయం 7 గంటలకు యాగశాల ప్రవేశము,అఖండ దీపా రాధన, బృజరోహనము, శ్రీ గణపతి పూజ గోపూజ, అంకురార్పణం నంది సమారాధన, స్వస్తి పూన్యవచనం, పంచాంగవ్యప్రసన్న ఋత్వి కారణము,ప్రధాన కల్చస్థాపన,మండ పారాధన అగ్ని ప్రతిష్టహారతి, ఉదయం 10 గంటలకు విగ్రహ ఊరేగింపుయాత్ర, జలాధి వాసం, అలాగే సాయంత్రం ఐదు గంటలకు ఆవాహిత దేవత అవనం హారతి, తీర్థప్రసాధన వితరణ భజన కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాలాన్ని శ్రీ నరసింహుల సురేష్ శాస్త్రి పంతులు బృందం చె నిర్వహించబడుతాయని, మహేశ్వరీకమిటి సభ్యులు తెలియపరిచారు. బుధవారం వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించి, గురువారం, నందిట్ పల్గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు, శ్రీశ్రీశ్రీ మంగిరాములు మహారాజ్, శ్రీశ్రీశ్రీ బాలయోగి వెంకట్ స్వామి, (పింగల్ గావ్ దేవ స్థానం.) చేతుల మీదుగా యంత్ర విగ్రహప్రతిష్టపన యుంటుందని కమిటి తెలియజేసింది.

## నేటి నుంచి మెండోరా మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు

- రెండు రెవెన్యూ బృందాల నియామకం
- ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సదస్సులు
- అందుబాటులో హెల్ప్ డెస్క్, వెరిఫికేషన్ బృందాలు
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రాతిపదికన జిల్లాలోని మెండోరా మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సదస్సుల నిర్వహణ కోసం రెండు రెవెన్యూ బృందాలను నియ మించామని అన్నారు. ఈ బృందాలు షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ప్రతి రోజు ఒక్కో బృందం ఒక గ్రామం చొప్పున రోజుకు రెండు గ్రామాలలో సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి సహకారం అందించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ బృందాలను, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరిపేలా వెరిఫికేషన్ బృందాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నెల 5న చాకిర్యాల, కొడిచెర్ల గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని 6వ తేదీన బుస్సాపూర్, మెండోరా గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, 7వ తేదీన వెల్గటూర్ జడ్పీ హైస్కూల్, సావెల్ గ్రామ పంచాయతీలలో, 8న దూదిగాం సీఎస్ఐ స్కూల్, సోన్ పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. భూ సమస్యలు కలిగిన రైతులు, ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## బోధన్,సాలురా మండలాల అధ్యక్షుల ఎన్నిక..





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

భారతీయ జనతా పార్టీ బోధన్,సాలురా మండలల అధ్యక్షులుగా సిర్పా సుదర్శన్,గంగాధర్ లను నియమిస్తూ ఆదివారం జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఉత్తర్వులు అందజేశారు.బోధన్ మండల అధ్యక్షుడిగా సిర్పా సుదర్శన్,సాలురా మండల అధ్యక్షుడిగా గంగాధర్ లను జిల్లా నాయకులు బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పార్టీ పతిష్టతకోసం పనిచేస్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## లిఖితకు స్టేట్ లెవెల్ బెస్ట్ క్యాచర్ అవార్డు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లాకు చెందిన డి. లిఖిత రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ లో బెస్ట్ క్యాచర్ అవార్డును అందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన 11వ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా ఫైనల్ మ్యాచ్ లో సిద్దిపేట పై నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు ఘన విజయం సాధించి ఛాంపియన్షిప్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ లో తనదైన శైలిలో అద్భుత ప్రతిభ కనబరిచిన లిఖిత బెస్ట్ క్యాచర్ అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. లిఖిత బెస్ట్ అవార్డు అందుకోవడం పట్ల జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి. ప్రభాకర్ రెడ్డి, మర్కంటి గంగామోహన్ ఆమెను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి... మాజీ ఎంపీపీ శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రమాదాల భారిన పడకుండా యువకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని ఎంపీపీ కొండేగల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎడపల్లి మండలంలోని అంబం గ్రామ యువకుడు బోయిడి సందీప్ స్మారకార్థం గ్రామంలో యువకులు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ను ఎడపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ప్రారంభించగా పలు టీంలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ...నేటి కాలంలో యువకులు వాహనాల ప్రమాదాల భారిన పడి అనేక ఘటనలు చోటు చేసుకొంటున్నాయని,దీనికి యువకుల నిర్లక్ష్య డ్రైవింగ్ కారణమన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయిడి సందీప్ సైతం రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడని అన్నారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో హెల్మెట్ ధరించకపోడం, అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాల భారిన పడి తమ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగుల్చుతున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదరహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి యువకులు తమవంతు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ లో గెలుపొందిన నర్సాపూర్ గ్రామ టీంకు మొదటి బహుమతిగా రూ. 500, రన్నరప్ దుబ్బాతండా టీంకు రూ. 3000లను, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా అంబం గ్రామానికి చెందిన లక్ష్మణ్ కు రూ. 500లను బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిస్కగంగప్రసాద్,స్పాన్సర్ లక్ష్మణ్, సాయిచరణ్,అశోక్, ప్రశాంత్, చందుగోపి, ప్రవీణ్, అన్నదానం దాతలు సుమన్, లక్ష్మణ్, ప్రసాద్, ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
05-05-2025



## ఆశ్రయ సేవా సొసైటీ సేవలు అభినందనీయం ఎస్ఐ నాగుల్ మీర

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలం పరిధిలోని నాగులవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం నందు ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా చింతకాని ఎస్సై నాగులమీర హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి జన్యుపరం,మేనరిక వివాహాలు చేసుకోవడం ద్వారా ఈ వ్యాధి వస్తుంది అని దీనికి నివారణ ఒక్కటే మార్గం అని, ప్రతి ఒక్కరూ తలసేమియా నివారణ లో భాగం కావాలని. తలసేమియా చిన్నారుల కొరకు ప్రతి నెల అనేక చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ చిన్నారులకు అందిస్తున్న ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు ఇరుగు నవీన్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక సారి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది అని, లేకుంటే వారి ప్రాణాలకు ప్రమాదం అని, అనేక మందికి రక్తదానం అంటే అపోహ ఉ ంది అని అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలి అని తమ సంస్థ ద్వారా, ప్రతి నెల తలసేమియా చిన్నారుల కొరకు, గర్భిణి స్త్రీలు, రోగుల, కొరకు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తుంటాము అని ఆయన అన్నారు. అనంతరం

## విజయవంతమైన రక్తదాన శిబిరం..



తగర రమేష్ మాట్లాడుతూ కొత్తగా వివాహం చేసుకునే వారు హెచ్ బి టు పరీక్షలు చేయించుకోవడం వలన పుట్టబోయే పిల్లలకు తల సేమియా వ్యాధి వస్తుందా రాదా అని ఈ పరీక్ష ద్వారా నిర్ధారణ అవుతుంది .కావున ఈ పరీక్షలు చేయించుకొని పుట్టబోయే పిల్లలకు ఆయురారోగ్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లోకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య ,తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి ,రౌతు అప్పారావు,కోప్పూరి నవీన్,ఇమ్మడి చెట్టి నారాయణరావు, రాము, మదన్ ,కంభం రాముకంభం నాగేశ్వరరావు, బట్టు తిరపయ్య , సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ కుమార్, సభ్యులు తగరం రమేష్, కటకం రత్నాకర్, మదన్ సాయి, రాజేష్, రమేష్, వసంత్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సైదులు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న సుంకర స్వాతి సంక్రాంతి చందు కూతురు నిశ్చితార్థం సందర్భంగా పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించారు .కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రిటైర్డ్ ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , యుటిఎఫ్ యూనియన్ నాయకులు ఉదారపు నాగేశ్వరరావు, తోటకూర శ్రీనివాసరావు, సంక్రాంతి అనిల్ కుమార్ ,బంధుమిత్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ప్రొద్దుటూరు గ్రామంలో శబరి కళ్యాణ మండపంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మాలావత్ నాగమణి కుమార్తె అయిన శిరీష బి నాగరాజు వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య భారతమ్మ పుణ్య దంపతులు.

## జిపిలో మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

గ్రామపంచాయతీలో కార్మికులకు మల్టీపర్పస్ పని విధానం రద్దుచేసి పెండింగ్ వేతనాల నిధులు తక్షణమే విడుదల చేయాలని. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులుసురేష్ గొండ ఆదివారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగినజిపికార్మికులసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం నిర్ణయించి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని కోరారు. బకాయిలు చెల్లింపులకు వివిధ పంచాయతీల నిధుల నుంచి కార్యదర్శులు చెక్కులు అందించారని కానీ ఎస్ టి ఓ లో చెక్కులు జామ చేయగా మూడు నెలలు గడుస్తున్న నిధులకు మోక్షం కలగడం లేదని సురేష్ గొండ అన్నారు.వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు. ఇండ్ల స్థలాలు కేటాయించాలని. ప్రతి కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావ లి ప్రతి కార్మికునికి పర్మినెంట్ చేయాలని అన్నారు. జీవో. 51 నీ సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు బిచ్కుంద నూతనంగా మున్సిపాలిటీగా ప్రకటించిన ప్రభుత్వానికి సిఐటియు యూనియన్ కార్మికులు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం. బిచ్కుంద మున్సిపాలిటీ కార్మికుల నూతన కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ ఆదివారంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

### నూతన కార్యవర్గం ఎంపిక....

అధ్యక్షులుగా గోనె. భూమయ్య, ఉపాధ్యక్షులుగా సి. రామ్ గొండ, ప్రధాన కార్యదర్శిగా ముల్లింటి. రాజు, సహాయ కార్యదర్శిగా లాల్ సారీసుశీల భాయ్, కోశాధికారిగా. మక్కాయ్ శకుంతల, కమిటీ సభ్యులుగా యు. గంగా బోయ, నాయిని బాజీరామ్, సాదు మాణిక్,కమిటీ. గౌరవ అధ్యక్షులుగా సురేష్ గొండ లను కార్మికులందరూకలిసిఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా కేటీఆర్ సేన అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ జన్మదిన వేడుకలు....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ బారాస పార్టీ ఆఫీసులో ఆదివారం బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేటీఆర్ సేన అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు. అనంతరం వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎర్ర వంటి సాయిబాబా, నరసింహులు గౌడ్, రమేష్ యాదవ్, తెకుర్ల సాయిలు, డి. సాయిలు, లక్ష్మణ్ ,తదితరులు, పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం

### పాల్గొన్న బాన్సువాడ తెలంగాణ ఉద్యమ నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ జిల్లాలకు సంబంధించిన ఉ ద్యమకారులు కరీంనగర్ పట్టణం నందు హొ టల్ తారక్ నందు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కారుల డిమాండ్స్ కొరకు నిర్వయించిన కార్యక్రమము లో ఆదివారం బాన్స్ వాడ నుండి ఉడుత గంగాధర్ గుప్త, గంజివార్ చందు, కల్వా శ్యామ్, భాస్కర్ గౌడ్, రాజు, గైని గంగారాం, మారేపల్లి గంగారామ్, తదితరులు పాల్గొనటం జరిగింది.



## గాంధారిలో వడగండ్ల వాన



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం రోజు సాయంత్రం భారీ వర్షం తో పాటు వడ గండ్ల వాన కురిసింది. దీనితో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది. వారాంతపు సంతకు వచ్చే ప్రజలు, వ్యాపారులు కొంతమేర ఇబ్బంది పడ్డారు. వడగండ్ల వాన కురవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## పూజారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూర్ మండలం రామేశ్వర పల్లి గ్రామంలో గడ చౌడమ్మ దేవాలయ పూజారి మఠం సిద్ధరాములు మృతి చెందారు. పూజారి అంతక్రియల నిమిత్తం గ్రామానికి చెందినవీరశైవ లింగ యూత్ సమాజం ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. దోమకొండ మండల కేంద్రానికి చెందిన మఠం సిద్ధరాములు మండలంలోని రామేశ్వరం పల్లి గ్రామంలో గడ చౌడమ్మ దేవాలయంలో పూజారిగా పని చేస్తున్నారు. ఆకస్మాత్తుగా మృతి చెందారు. ఆదివారం దోమకొండ మండలం కేంద్రంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. విషయం తెలుసుకున్న రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన వీర శైవ లింగా యూత్ సమాజం ప్రతినిధులు వారి ఇంటికి వెళ్లి పూజారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతిపట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు. అనంతరం తనవంతుగా ఐదు వేలరూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పూజారి సిద్ధ రాములు మృతి చెందడం ఎంతో బాధాకరమని వారు అన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగా యూత్ సమాజం ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్నుప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు యలమంచిలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎతొండ క్యాంప్ లో రామకృష్ణ మఠం హైద్రాబాద్ వారి సౌజన్యం తో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ కు తన స్వంత నిధులతో షెడ్డు నిర్మాణం చేయించి ప్రారంభోత్సవానికి హాజరైన ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు . వారితో పాటు ఈ కార్యక్రమంలో కోటగిరి ప్రాంత ట్రస్ట్ ఆర్గనైజర్ శివ శ్రీనివాస్ , హనుమంత్ రావు,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్,సూర్యనారాయణ, మదన కృష్ణ, సంజీవ్, భాస్కర్, తుకారాం, మోగులప్ప, మాణిక్, గైని మారుతి, గైనీ శంకర్ , కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గోన్నారు.

## మే 6న కామారెడ్డిలో మెగా జాబ్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

కామారెడ్డి జిల్లాలో హెచ్. సి. ల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బీప్రోగ్రాము కొరకు 2024-2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న, విద్యార్థులు MPC,MEC, CEC, BIPC ఒకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థుల కు మే 6న మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఆడిటోరియం లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 80740 65803,7981834205 ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు.జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం, హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రవేట్ కళాశాలలో MPC, MEC, CEC/ఒకేషనల్ కంప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు,ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు.

## అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

### జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలంలోని హంగార్గ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పాంచాల్ హన్మంత్ ఇటీవల అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగం సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సన్మాంచి హర్షం వ్యక్తం చేశారు.. దేశ సైని కుడి ఉద్యోగం రావడం చాలా అదృష్టం అని, దేశానికి సేవ చేసే ఉద్యోగం సంపా దించినందుకు ఎమ్మెల్యే అతనికి శాల్వతో సన్మానించారు.ఇలాగే నియోజకవర్గనికి చెందిన యువకులు పట్టుదాలతో వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించి నియోజకవర్గనికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిలు పాటిల్, రమేష్, యువ నాయకులు శివ కుమార్ గౌడ్, కిరణ్, పండరి,మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## 26 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థుల కలయిక

- విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం
- గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంగా
- గడిపిన చిన్ననాటి స్నేహితులు
- రావినూతల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కొమ్మినేని నరసయ్య పార్వతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా సంవత్సరంలో 1998-1999 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరుపు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని కుటుంబాల పరిస్థితిలను యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ పాఠశాలలు విద్యను అభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఈ పూర్వ విద్యార్థులు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో ఎవరైనా సతమత మవుతున్న అందరూ కలిసికట్టుగా వారికి ఆర్థిక సాయం అందిస్తామని అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తమ గురువులైన మల్లికార్జున రావు, జనార్ధన్ రావు, హను మంతరావు, పీఈటి వీరభద్రం, రాంబాబు, వెంకటేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, లకు సాలువాలు కప్పి సన్మానించి మెమొటోలు అందజేశారు.

TIMES OF VARTHA (05-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/5/2025 6:45 AM Page 5



# హైదరాబాద్ హనుమకొండ జాతీయ సర్వీస్ రోడ్‌లను వెడల్పు చేయాలి



- ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకొని వారి పిల్లలకు ఉచిత విద్యా అవకాశాలను కల్పించాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారి ఇరువైపులా అసంపూర్తిగా నిర్మించిన సర్వీస్ రోడ్లను సత్తురమే పూర్తిస్థాయి లో నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువన గిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ శివారులో కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి స్వర్ణ గిరి దేవాలయం, అదేవిధంగా అందరికీ ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ గుడి దేవాల యాలు రహదారికి ఇరువైపులా కలిగి ఉన్నాయని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ వెల్లడించారు. ఈ పుణ్యక్షేత్రాలకు సందర్శించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వీధి జిల్లాల నుండి ప్రజలు వస్తుంటారని ఆయన తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు సర్వీస్ శ్రేణులను అస్తవ్యస్తంగా నిర్మించడంతో జీవనపాధి కోసం ఆటోలు నడుపుకునే ఆటో యజమానులు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని ఎండి ఇమ్రాన్ ఆవేదన వ్యక్తపరిచారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు బస్సు దిగిన తర్వాత దేవాలయాలకు ఆటోలలో వెళ్లేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. భువనగిరి చెరువు కట్ట నుండి రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వరకు స్వర్ణగిరి దేవాలయం నుండి టీచర్స్ కానీ వరకు అస్తవ్యస్తంగా రోడ్లు ఉన్నాయని ఈ సర్వీస్ రోడ్డును వెంటనే వెడల్పు చేసి వాహనదారులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ నేషనల్ హైవే అథారిటీ అధికారులతో డిమాండ్ చేస్తున్నారు. భువనగిరిలో స్వర్ణగిరి ఆటో యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సభ్యుల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో యజమానులు అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు.ఆటోలలో ఎక్కే ప్రయాణికు లేక ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఇన్స్ టాల్మెంట్ కట్టలేక వారి కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని అయన విమర్శించారు. 4 లేబర్ కోడ్ లను మరియు 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అందులో ఆటో డ్రైవర్ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు పాల్గొన్నారు.

### అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

అధ్యక్షులుగా గనబోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎస్ కే కరీం, ఎస్ కే షరీఫ్, ప్రధాన కార్యదర్శిగామరిపల్లి జహంగీర్, సహాయ కార్యదర్శి దొంకేన శేఖర్, కోశాధికారి నీరుడి శేఖర్ తో పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# వలీమా విందులో పాల్గొన్న కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

చౌటుప్పల్ మున్సిపాలిటీ మల్కాపురం గ్రామానికి చెందిన రియాజ్ వలీమా విందు కార్యక్రమం చౌటుప్పల్ స్థానిక శుభం గార్డెన్ లో జరిగింది. ఈ విందు కార్యక్రమమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అజ్గర్, షరీఫ్, మునీర్, జమీల్, అమాన్,ఉమర్, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా నియమితులైన కె.రామక్రిష్ణారావుని సెక్రటేరియట్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలియజేశారు.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



# ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ పూర్తి జిల్లా రైతాంగానికి శాశ్వత పరిష్కారం

### ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా జిల్లా రైతాంగానికి శాశ్వత పరిష్కారం అవుతుందని ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి జిల్లా రైతాం గానికి శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపించాలనే గొప్ప లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కి సంబంధించి రూ.23 కోట్ల మంజూరు చేయించించిన నేపథ్యంలో భిక్కనూరు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా మహ్మద్ అలీ షబ్బీర్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ హయంలో కనీసం రూ.10 కోట్లు కూడా మంజూరు చేయాలనే అసమర్థత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కానీ మా నాయకుడు షబ్బీర్ అలీ చొరవతోనే నిధులు మంజూరయ్యాయిని, మండల నాయకులు హర్షం వ్యక్తం చేయ డం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

### బాన్సువాడ కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో

# ఘనంగా పోచారం రిషిక్ రెడ్డి, పోచారం రుషాంక్ రెడ్డిల జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మనవళ్ళు, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికుమారులు పోచారం రిషిక్ రెడ్డి, పోచారం రుషాంక్ రెడ్డి ల 13 వ జన్మదిన వేడుకలను బాన్సువాడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# వేసవి ఉచిత శిక్షణ శిబిరంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి మామునూరి శ్రీధర్



వర్ధన్నపేట,04మే,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వర్ధన్నపేట మండల విద్యా శాఖ అధికారి మామునూరి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సమయంను వృధా చేయకుండా నైపుణ్యాలను పెంపొం దించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ఆరు నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు ఈనెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ అంశాలు డ్రాయింగ్, డాన్స్, స్పోర్ట్స్, కరాటే, క్రాఫ్ట్, గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కట్రేయాలా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరాలకు వచ్చే విద్యార్థులకు ఉ చితంగా ప్రభుత్వమే స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు.

# జాజుల శ్రీనివాస్ గౌడ్ సన్మానించిన బీసీ సంఘాల నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నగారు నిర్విరామముగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయం. ఏప్రిల్ 2 న ఢిల్లీ కేంద్రంగా జంతర్మంతర్ లో దాదాపు 2000 మంది బీసీ శ్రేణులతో జాజుల శ్రీనన్న నేతృత్వంలో జరిగిన బీసీల పోరు గర్జనపలితమే ఈరోజు కేంద్ర క్యాబినెట్ తీసుకుని నిర్ణయం అని ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నీ శాలువాతో సన్మానించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజ కవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ అయిన మాట్లాడుతూ మన ఉద్యమం ఇంతటితో ఆగకుండా మేమెంతో మాకు అంత వాటా మనకు దక్కేంతవరకు మన ఉద్యమం కొనసాగుతూనే ఉండాలి అప్పటివరకు జాజుల శ్రీను అన్నతో మనం కూడా అడుగులో అడుగు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, బీసీ యువజన సంఘం నియోజవర్గ నాయకులు శ్రీకాంత్ , జాజుల భాస్కర్, కొండ రవీందర్, జాజుల రవీందర్, రామకృష్ణ, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు


# కుక్కల దాడిలో 13 మేకల మృతి.. మరో 10 మేకలకు తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థన్ నారాయణ పురం మండలం పుట్టపాక గ్రామ పరిధిలోని బట్టోన్ భాయ్ గూడెం వద్ద గత అర్ధరాత్రి 11 సమయంలో మేకల మందపై దాడి చేసిన కుక్కలు.. ఈ దాడిలో 13 మేకలు మృతి చెందగ మరో 10 మేకలు గాయాలైనట్లు తెలిపిన బాధితుడు ఈదుల శ్రీకాంత్ చనిపోయిన మేకల విలువ సుమారుగా లక్ష యాభై వేల రూపాయలు ఉంటుందని గాయాలైన మరికొన్ని మేకల పరిస్థితి విషమంగా ఉందని తమను

# పగిలిన డ్రైనేజ్ పైప్ లైన్లు.. దుర్వాసన తట్టుకోలేక అవస్థలు పడ్డ ప్రజలు





టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో ఆదివారం డ్రైనేజ్ పైప్ లైన్ లీక్ అయ్యి, అందులోని మురుగు నీరు బయటకు ఉబికి వచ్చి మార్కెట్ రోడ్డు మీద పారాయి. ఆ డ్రైనేజీ పైపులైన్లకు, సులబ్ కాంప్లెక్స్ నీరు రెండు కలవడం వలన రోడ్లపై దుర్వాసన భరితమైన నీళ్లు పారడంతో స్థానిక వ్యాపారస్తులు, పాదాచారులు, కూరగాయల వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత పది రోజుల్లో మూడు సార్లు ఈ నీరు బయటకు వచ్చింది. కూరగాయల మార్కెట్ లోని మురుగంత ఈ పైపులైన్లో కలవడం వలన మాటిమాటికి పైపులైన్లు జామై నీరు బయటికి వస్తుంది. ఆ పైపులైన్ లో నీరు మామూలు నీరు అయితే పర్వాలేదు గాని, సులబ్ కాంప్లెక్స్ లో నీరు కరవడం వలన దుర్గంధ వాసన బయటకు రావడం జరుగుతుంది. వాసన భరించలేక వ్యాపారస్తులు వ్యాపారాలు చేయలేకపోతున్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఆలయ పనులను పరిశీలించిన శంకర్‌పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా బీరప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఆలయ నిర్మాణం కొరకు సంఘం ఆధ్వర్యంలో స్లాబు వేయడం జరిగింది. ఆలయ నిర్మాణ పనులను మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (05-05-2025)MADK_times of varha main (13-2).qxd 5/5/2025 6:45 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవడమే కాదు

# వారి బాటలో నేటి యువత నడుచుకోవాలి

● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

గ్రామాలలో భారతదేశ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవడమే కాదు, దేశ స్వాతంత్రం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి బాటలో నడిచి నప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమౌ తమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహమ్మద్ ఇలియాస్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాపు జగ్జీవన్ రామ్ కాశ్య విగ్రహాలను ఆదివారం అట్టహాసంగా ఆవిష్కరించారు. వారి విగ్రహాలను పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రసిద్ధ సామాజిక కార్యకర్త బిఆర్ అంబేద్కర్ ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నాయకులు, సంఘసంస్కర్త అంటరాని తనం , కుల నిర్మూలన కోసం తన జీవితాంతం కృషి చేసిన భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని కొనియడారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించి 1950 జనవరి 26న, రాజ్యాంగాన్ని ఆబోధింప చేయించడంలో కీలక పాత్ర వహించిన మహానాయకుడు బిఆర్ అంబేద్కర్ అని వారన్నారు. నేడు యావత్ భారత జాతి భారత సంవిధాన్ ను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడదని వారందరూ అన్నారు. అదేవిధంగా బాపు జగ్జీవన్ రామ్ పేరొందిన భారత స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త రాజకీయవేత్త, భారత పార్లమెంట్లో 40 సంవత్సరాల పాటు వివిధ కేంద్ర మంత్రి పదవులను అనుభవించి, భారతదేశ ప్రజల సమాన సమానత్వం కోసం అంకితబహంతో కృషి చేసిన మహా నాయకుడు అని వారన్నారు. ఇటువంటి మహా



నాయకుల విగ్రహాలను గ్రామంలో ఆవిష్కరించుకోవడమే గాక వారి అడుగుజాడలో నేటి యువత నడుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ ఎంపీపీ ఎర్ర కలమ్మ శ్రీరాములు, గ్రామం మాజీ సర్పంచ్ చిన్న మల్లికార్జున్, మాజీ ఎంపిటిసి సామల వెంకటేష్, ఫకీర్ కొండల్ రెడ్డి తోటకూరి వెంకటేష్, ర్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి ఇల్లు కోల్పోయిన

# వృద్ధురాలికి ఆర్థిక సాయం..

ఔదార్యం చాటుకున్నా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భారీ వర్షానికి కూలిపోయిన ఇంటి యజమానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం

గత రెండు రోజుల క్రితం ఈదురు గాలులు, వడగండ్లతో కురిసిన భారీ వర్షంతో భువనగిరి పట్టణం అతలాకుతులమైంది. ఇందులో భాగంగా 26వ వార్డులో కదు పేదరాలైన మిసంఫీ భారతమ్మ ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. సర్వం కోల్పోయిన ఆ పేదరాలి వివరాలు తెలుసుకున్న, పేదల పాలిట కరుణా మయుడైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గొప్ప హృదయంతో ఆదివారం అవార్డు మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్ తో కలిసి వర్షానికి కూలిపోయిన ఇల్లు పరిశీలించారు, అక్కడికక్కడే పేదరాలి దీనాతిదీనస్థితిని గ్రహించి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించి ఎమ్మెల్యే ఔనత్యాన్ని చాటుకున్నారు. ఇటీవల భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నష్టపోయిన వారికి అండగా నిలుస్తానని, ప్రభుత్వం నుండి నేచురల్ కాలమేటీస్(ప్రకృతి వైపరీత్యాల) పథకం ద్వారా పట్టణాల్లో కూలిన ఇండ్ల సర్వే చేయించి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేదలకు హామీ ఇచ్చారు, అదేవిధంగా అన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, భువనగిరి వెంకట రమణ, మైనారిటీ నాయకులు ఎండి మజహార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ యోగా గురువు బాబా శివానంద కన్నుమూత

వారణాసి: ఆరోగ్య సమస్యల కారణంగా ఆధ్యాత్మిక గురువు, పద్మశ్రీ గ్రహీత బాబా శివానంద శనివారం రాత్ర కన్నుమూశారు. ఆయన వ యస్సు 128 సంవత్సరాలుంటుందని ఆయన శిష్యులు తెలిపారు. బాబా శివానందను ఏప్రిల్ 30న బిహెచ్‌యూ ఆసుపత్రిలో చేర్చారు. ఆయన పార్థీవ శరీరానికి అంజలి ఘటించడానికి ఆయన భౌతిక కాయాన్ని కబీర్‌నగర్ కాలనీలోని ఆయన ఇంట్లో ఉంచారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ఆయన అనేక తరాలకు స్ఫూర్తి ప్రదాత అని ప్రధాని నరేంద్ర మోడీ తన 'ఎక్స్' పోస్ట్‌లో కీర్తించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న సిల్హెట్‌లో 1896 ఆగస్ట్ 8న ఆయన జన్మించారు. ఆయనకు ఆరేళ్ల వయస్సు ఉ న్నప్పుడు ఏర్పడిన క్షామంలో ఆయన తల్లిదండ్రులు మరణించారు. నాటి నుంచి ఆ యన పొదుపు, క్రమశిక్షణ, సగం కడుపుకే తినడం వంటి పద్ధతులు అలవరచుకున్నారు. యోగ, ఆధ్యాత్మికత ద్వారా సమాజానికి సేవలందించినందుకుగాను ఆయనకు 2022లో పద్మశ్రీ అవార్డును బహుకరించారు.

## పుట్టపాకలో నూతన పద్మశాలి కుల సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాకలో నూతన పద్మ శాలి కుల సంఘం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది, స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా గజము సత్యనారా యణ, ఉపాధ్యక్షులుగా సామల రాములు, చెరుపల్లి రామలింగం, ప్రధాన కార్యదర్శిగా పగిడిమర్రి భావన ఋషి, సహాయ కార్యదర్శిగా చిటిపోలు నాగరాజు, కోశాధికారిగా గంజి వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా గజం భద్రయ్య, గూడెల్లి బాలరాజు, గోలి సాంబయ్య, ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తిరందాసు ధనుంజయ, నామని బిక్షమయ్య, గజం గురునాథం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజం సత్యనారాయణ నారాయణపురం పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు సూరపల్లి జనార్ధన్, కార్యదర్శి వొంగరి రఘు మరియు గ్రామ పెద్దలు, గ్రామ పద్మశాలి కుల భాందవులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైతు రిజిస్ట్రీ సర్వే ప్రక్రియ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రారంభించిన రైతు రిజిస్ట్రీ సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆధార్ దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) కేటాయించాలని కేంద్రం నిర్వహించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకున్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను, రైతు యొక్క ఆధార సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించడానికి, కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ మినిస్ట్రీకు ఏ రకమైన సంబంధం లేదన్నారు. రైతు విశిష్ట సంఖ్యను ఫార్మర్ ఐడి పొందుటకు రైతు ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము, ఆధార్కు లింక్ చేయబడిన మొబైల్ ఫోన్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. పాసుబుక్ ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ బస్సు , కారు ఢీ ఒకరు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

చింతకాని మండలం తిరుమలపురం క్రాస్ రోడ్డు సమీపంలో ఆర్టీసీ బస్సు కారు ఢీ కొని ఖమ్మం కు చెందిన పసుపులేటి వెంకట సాయి మృతి.ఖమ్మం చెందిన వేపూరి శబరిష్ , తో పాటు మరోకరికి తీవ్ర గాయాలు.



# ప్రతి రైతుకు 16 నెంబర్లతో యూనికోడ్ గుర్తింపు కార్డు

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 16 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)తో ఫార్మర్ రిజిస్ట్రీకార్డును కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రెవిన్యూ శాఖ ద్వారా సేకరించిన భూయాజమాన్య వివరములను రైతు తన యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైనచట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదనీ కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందనీ కలెక్టర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందనీ. పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన



సంబంధం లేదన్నారు.రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# కఠినంగా నీట్ ప్రశ్నాపత్రం

(మొదటి పేజీ తరువాయి)..

గుర్తించేందుకు సమయం సరిపోలేదని చెప్పారు. బయాలజీ విభాగం కొంత సులభంగా ఉన్నప్పటికీ ప్రశ్నపత్రంలో అన్ని స్థాయిల ప్రశ్నలు సమతుల్యంగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం 720 మార్కులగానూ గత ఏడాది 54 మంది విద్యార్థులకు 720 మార్కులు రాగా, వెయ్యి మందికి పైగా 700 మార్కులు వచ్చాయి. అయితే ఈసారి గరిష్టంగా 680 మార్కులు వచ్చే అవకాశం ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో గత ఏడాది 500 మార్కులు వచ్చిన విద్యార్థులకు కన్వీనర్ కోటాలో ఎంబిబిఎస్ సీటు రాగా, ఈసారి 430 మార్కులు వస్తే సీటు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఫిజిక్స్ ప్రశ్నలు కఠినంగా ఉండటం, కెమిస్ట్రీ పేపర్ కూడా కష్టంగా రావడంతో విద్యార్థుల స్కోర్ చాలా తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. అలాగే గత ఏడాది తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల్లో చాలామంది 700 పైగా మార్కులు సాధించారు. కానీ, ఈ ఏడాది ఆ సంఖ్య తగ్గే అవకాశం ఉంటుని చెబుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నీట్ యుజి ప్రశ్నాపత్నం ఉండటంతో మార్కులు గతంలో కంటే తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా నీట్ యుజి పరీక్షను ఇంగ్లీష్, హిందీతో పాటు మరో పదకొండు భాషల్లో అంటే మొత్తం 13 భాషల్లో నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అనుకూలంగా ఉండే తెలుగు, ఉర్దూ భాషల్లోనూ ఈ పరీక్షను నిర్వహించారు. గత ఏడాది 200 ప్రశ్నలకు నీట్ యుజి పరీక్షకు నిర్వహించగా, ఈ ఏడాది మాత్రం మొత్తం 180 ప్రశ్నలకు నీట్ యుజి పరీక్షను నిర్వహించారు. మొత్తం మార్కులు 720 రాగా, ఈసారి గరిష్ట మార్కులు గతంతో పోల్చితే తగ్గే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

### ప్రశాంతంగా జరిగిన పరీక్ష

దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన నీట్ యుజి పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పెన్ పేపర్(ఆఫ్‌లైన్) విధానంలో నిర్వహించిన ఈ పరీక్షలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి వస్తువులు, ఆభరణాలకు అనుమతి ఇవ్వలేదు. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా..ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు పరీక్షా కేంద్రాలకు అనుమతించారు.ఈ ఏడాది దేశవ్యాప్తంగా 500 నగరాలు, పట్టణాల్లో 5,453 పరీక్ష కేంద్రాలతో పాటు విదేశాల్లోని 14 నగరాలలో ఎన్‌టిఎ నీట్ యుజి పరీక్ష నిర్వహించింది. రాష్ట్రంలో నీట్ యుజి ప్రవేశ పరీక్ష నిర్వహణకు 190 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22.7 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, సుమారు 20.8 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు.

### ముందుగానే కేంద్రాలకు..

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నీట్ యుజి పరీక్షకు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లాలనే నిబంధన ఉండడంతో విద్యార్థులు చాలా వరకు గంటల ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. చెవుల దిద్దులు, కాళ్ల పట్టీలు, షూ, వంటి వాటిని పరిశీలించారు. హాల్‌టికెట్‌లో ఉన్న విద్యార్థి, పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థి ఒకరేనా అనే అంశంపై తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.

పలువురు విద్యార్థులకు శాపంగా మారిన కఠిన నిబంధనలు



నీట్ యుజి పరీక్షలో కఠిన నిబంధనలు విధించారు. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా, అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేశారు. విషయాన్ని హాల్ టికెట్లలో ముందుగానే పేర్కొన్నప్పటికీ.. పలువురు విద్యార్థుల పట్ల ఈ నిబంధన శాపంగా మారింది. పరీక్షా కేంద్రాల వద్దకు పలువురు అభ్యర్థులు ఒకటీ రెండు నిముషాల ఆలస్యంగా చేరుకోవడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. కాగా వారు అధికారులను ఎంతగా బతిమాలినప్పటీకి లోపలికి అనుమతించలేదు. ఇలాంటి ఘటన కరీంనగర్‌లో కూడా చోటు చేసుకుంది. వేములవాడకు చెందిన ఓ విద్యార్థిని కరీంనగర్‌లోని ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో నీట్ పరీక్ష రాసేందుకు తల్లిని వెంటబెట్టుకొని చేరారు. అయితే గేట్లు మూసిన 3 నిముషాల ఆలస్యంగా రావడంతో విద్యార్థిని లోపలికి అనుమతించలేదు. దీంతో తమ కూతురును లోపలికి అనుమతించాలని ఆమె తల్లి అధికారుల కాళ్ళవేళ్ళా పడటం చూసే వారిని కంటతడి పెట్టించింది. తన బంగారం అమ్మి కూతురికి కోచింగ్ ఇప్పించానని, తన ఒకే ఒక బిడ్డని డాక్టర్‌ను చేయాలనేది తమ కల అని కంటతడి పెట్టుకున్నారు. దయచేసి లోపలికి అనుమతించాలని ఎంత వేడుకున్నా అధికారులు మాత్రం నిబంధనల ప్రకారం తాము ఏమీ చేయలేమని లోపలికి అనుమతించలేదు. కీసర మండలం అంకిరెడ్డిపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల వద్ద గతంలో ఆ భవనంలో కొనసాగిన మూర్తి ఇంజనీరింగ్ కళాశాల చిరునామాను పేర్కొనడంతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
05-05-2025


# జన్మనిచ్చిన తాటిపాముల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..



- పాఠశాల భవనాల నిర్మాణం కొరకు రూ.2 కోట్ల మంజూరు..
- పలు అభివృద్ధి పనులకి శంఖుస్థాపన...
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణ ధాన్యపు రాసులతో కళకళలాడుతుంది..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)

జన్మనిచ్చిన తాటిపాముల గ్రామ రుణాన్ని ఏనాడు మర్చిపోను అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం లో 20 కోట్ల రూపాయలతో నిర్మించే యస్వంతపూర్ వాగుపై చెక్ డ్యామ్, రెండు వరసల వంతెన, 1 కోటి రూపాయలతో సిసి రోడ్లు,1 కోటి రూపాయలతో డ్రైనేజి నిర్మాణ పనులకి శంఖుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు వాగుపై 20 కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని, దేవాదుల చివరి ప్యాకెజ్ నుండి చెన్నూరు రిజర్వాయర్ నుండి సాగునీరు తాటిపాముల మీదుగా తిరుమలగిరి తరలిస్తామని తెలిపారు. నా చిన్నతనంలో ఆ వాగుపై ఆడుకున్నామని గత జ్ఞాపికలు గుర్తు చేశారు.నలమాద రాఘవరెడ్డి మానవడిగా ఈ గ్రామం లో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని 1 కోటి రూపాయలతో ఎంపిపిస్ పాఠశాల భవనం, 1 కోటి రూపాయలతో జడ్పీ హెచ్ ఎస్ భవనం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నా తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి పేరుమీద త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కొక్క మిషన్ 7000 రూపాయలు విలువ చేసే 600 కుట్టు మిషన్లు మహిళలకి ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. మరొక సారి గ్రామానికి వచ్చి గ్రామం అభివృద్ధిపై అందరితో మాట్లాడి గ్రామం అవసరాలు అన్ని తీర్చుతానని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తాటిపాముల గ్రామానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పుడు పైలెట్ ప్రాణాలను లెక్క చేయకుండా దేశ రక్షణ కొరకు పోరాడినాడు ఇప్పుడు రైతుల సంక్షేమం కోసం పంట కొరకు సాగు నీరు ఇచ్చే నీటిపారుదల శాఖ మంత్రిగా అలాగే పంట పండిన వడ్లు కొనే పౌర సరఫరాల శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తూ ప్రతి పేదోడి కంచంలో సన్న బియ్యం పెడుతున్నాడు. భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రము అత్యధికంగా వరి పంట పండించి రికార్డు సృష్టించిందని తెలిపారు. వానాకాలం 151 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగి లో 127 లక్షల మెట్రిక్ టన్నులు పండించి రెండు సీజన్ లలో ప్రతి ఊరు ధాన్యం రాశులతో కళ కళ లాడిందని తెలిపారు. వరి పంట పడించటంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధమ స్థానం లో ఉండి ప్రతి పేదోడి కంచంలో సన్నబియ్యం పెట్టి అన్నపూర్ణగా మారిందని తెలిపారు.తాటిపాముల రైతులకోసం నేడు చెక్ డ్యామ్ పనులకు శంఖుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని త్వరలో ఎస్ ఎల్ బి సి పూర్తి అయితే ఉమ్మడి నల్గొండ జిల్లా సస్యాశ్యామలం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సుధీర్ రెడ్డి,ఎస్పి కే నరసింహా, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఇరిగేషన్ ఎస్ఈ రమేష్ బాబు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో చార్జీలకు రెక్కలు?

### చార్జీల పెంపుకు ఎల్ అండ్ టి ప్రతిపాదనలు



హైదరాబాద్ : త్వరలోనే హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెరగబోతున్నాయి. మే రెండోవారం నుంచి పెంచిన ఛార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మెట్రో వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎల్ అండ్ టి ఛైర్మన్ విదేశీ పర్యటనలో ఉన్నందున ఆయన వచ్చేవారం తిరిగి రానున్నట్లు , ఆయన రాగానే ఛార్జీల పెంపుపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. అదనంగా ఛార్జీలు పెంచబోతున్నట్లు ఇప్పటికే మెట్రో నిర్వాహణ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ధర రూ.10, ఉండగా గరిష్ఠ టికెట్ ధర రూ.60 గా ఉంది. గరిష్ఠ ధర రూ.75 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మెట్రో ఆపరేషన్స్, మాల్స్అద్దెలు, ప్రకటనల ద్వారా ఏటా రూ. 1500 కోట్ల వరకు ఆదాయం మెట్రోకు సమకూరుతోంది. మెట్రో నిర్వహణ, బ్యాంకు రుణాలపై వడ్డీ చెల్లింపులు తదితర ఖర్చులన్నీ కలిపి రూ.2 వేల కోట్ల వరకు వ్యయం అవుతోందని హైదరాబాద్ మెట్రో వర్గాలు చెబుతున్నాయి. కాగా గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రూ.6,500 కోట్ల నష్టం వచ్చినట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. స్టేషన్లు, ప్రకటనలు, మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజ్‌తో ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకోవడానికి సంస్థ నిరంతర ప్రయత్నాలు చేస్తున్నా ఆశించినంతగా ఫలితాలు ఉండటం లేదు. ప్రతి సంవత్సరం నష్టాలు పెరుగుతుండటం, ఇటీవల బెంగళూరులో మెట్రో ఛార్జీలు 44 శాతం పెరగడంతో హైదరాబాద్ మెట్రో సైతం ఛార్జీల పెంపు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ.10. గరిష్ఠంగా ఛారీలు రూ.60 ఉన్నాయి. దీనిపై ఎంత పెంచితే వినియోగదారులు భరించగలుగుతారు? ఎప్పుడు పెంచాలి? మొదట పెంచి ఆ తర్వాత తగ్గించాలా? ఇలా పలు కోణాల్లో మెట్రో సంస్థ యోచిస్తోంది. ఇప్పటికే రూ.59తో ఉన్న హాలిడే సేవర్ కార్డును కూడా రద్దు చేసింది. హైదరాబాద్ మెట్రో వేలాది మంది ఉద్యోగులకు, విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ మెట్రోలో ప్రతి రోజు లక్షలాది మంది ప్రజలు ప్రయాణిస్తూ.. సులువుగా వారి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. అయితే గత కొంతకాలంగా ఎల్ అండ్ టి సంస్థ నష్టాల్లో కొనసాగుతోంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ సంస్థకు భారీగా నష్టాలు వచ్చాయి. కాగా ఈ నష్టాల నుంచి గట్టేక్కేందుకు చార్జీల పెంపుకు అనుమతి కోరుతూ నాటి ప్రభుత్వం వద్దకు వెళ్లగా అనుమతి లభించలేదని తాజాగా ఈ నష్టాలు కొనసాగుతుండటంతో మరోసారి ఛార్జీల పెంపుపై తెలంగాణ ప్రభుత్వానికి నివేదికలు అందజేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఒకవేళ ప్రభుత్వం నుంచి అనుమతులు పొందితే మే రెండో వారం నుంచి మెట్రో చార్జీల పెంపు అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో సామాన్య ప్రయాణికులపై భారం పడే అవకాశం ఉంది.

# 'మండుటెండలో తాటి ముంజ మేలు'

**సమ్మర్ సీజన్లో స్పెషల్ ఫుడ్‌గా మక్కువ చూపిస్తున్న ప్రియులు..**

**ఆరోగ్య ప్రధాతగా ముంజల్లో ఎన్నో ప్రత్యేకతలు..**

**చల్లదనం కోసం తాటి ముంజలకు పెరుగుతున్న గిరాకి..**



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

మండుటెండలో ఎంతటి చల్లని పానీయాలు త్రాగినా ఇవ్వని తృప్తి ఈ తాటి ముంజల్లో ఉందంటే నమ్మశక్యం కాదు. అందుకని వీటి పై మక్కువ చెప్పేవారు ఎంతోమంది ఉన్నారు. పట్టణాల్లో తాటి చెట్లు లేకపోవడంతో చుట్టుపక్కల పల్లె ప్రాంతాల నుంచి వచ్చి ఈ సమస్యల్లో తాటి ముంజలను విక్రయించి పట్టణ ప్రజల నుంచి ఆదరణ పొందుతున్నారు. మండే ఎండల్లో తాటి ముంజలు తింటే ఆ మజానే వేరు. వేసవి వచ్చిందంటే తాటి ముంజలు అందరికీ టక్కున గుర్తుకు వస్తాయి. ఇవి వేసవి దాహాన్ని తీర్చుతాయి కాబట్టి అందరికీ గుర్తుకు వస్తాయి. వీటిని ముంజ కాయలు అని, ముంజెలు అని వివిధ రకాలుగా పేర్లతో పిలుస్తూ ఉంటారు. వీటిని పిల్లలు, పెద్దలు, ముసలివారు వయసుతో సంబంధం లేకుండా ఇష్టపడుతూ తింటారు. వేసవిలో లభించే అరుదైన పండు కావటంతో వీటికి గిరాకీ చాలా ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా రేటు కూడా కాస్త ఎక్కువగానే పలుకుతుంది. ప్రస్తుతం రూ.100రూపాయల వరకు డజను ముంజలు చొప్పున విక్రయిస్తున్నారు.ఎడపల్లి మండలంలోని మంగళ్ పహాడ్, కుర్నాపల్లి గ్రామాల్లో, మోస్రా మండలంలోని ముత్త కుంట గ్రామ ప్రాంతాల్లో తాటి వనాలు అధికంగా ఉండడంతో ఈ ప్రాంతాల్లో ఈ బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఈ వనాల నుండి జిల్లాలోని ఇతర ప్రాంతాలకు తాటి కాయలు ఎగుమతి అవుతుంటాయి. ఎడపల్లి మండల కేంద్రం శివారులో, జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువు కట్టపై తాటి ముంజల విక్రయదారులు పదుల సంఖ్యలో దర్శనమి స్తుంటారు.బోధన్ –నిజామాబాదు ప్రధాన రహదారి కావడంతో ముంజలు తినేందుకు జనాలు పోటీ పడుతుంటారు.ముంజల ప్రియులు ధరలను ఆలోచించక పోవడంతో అమ్మకం దారులకు ప్రతీ రోజు రూ. 3వేల నుండి రూ. 5వేల వరకు ఆదాయం లభిస్తుందనడంలో అతిషయోక్తి లేదు.





### తాటిముంజలు పోషకాల బాండాగారం...

పోషకాల బాండాగారం అని తాటి ముంజలను కొందరు పిలుస్తారు. ఈపండు ఏ కల్తీ లేని స్వచ్ఛమైన ప్రకృతి పండుగా భావిస్తారు. దీంతో శరీరానికి ఎంతో చల్లదనాన్ని ఇస్తుంది. ఎలాంటి రసాయనాలు లేని, కల్తీ లేని స్వచ్ఛమైన పండు అనడం వాస్తవ సత్యం. మండుటెండలకు మంచి ఉపసమనం ఈ తాటి ముంజలు. వీటిని ఈ సీజన్లో మిస్ అయితే మళ్లీ ఏడాది వరకు వీటి కోసం వెయిట్ చేయాల్సిందే.

### ఆరోగ్య ప్రయోజనాల ముంజలు...

ముంజలు మన దాహాన్ని తీర్చటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇవి రూపంలో లీచీ పండును పోలి ఉంటాయి. రుచిలో తాజా లేత కొబ్బరిలా ఉంటాయి. పట్టుకుంటే జారిపోయే జెల్లిలా ఉంటాయి. వీటి లోపల భాగంలోని నీరు తీయగా ఉండటంతో ప్రత్యేకంగా దాన్ని ఇష్టపడేవారు మరికొందరు. ఇవి ఎక్కువగా నీటి శాతాన్ని కలిగి ఉండడంతో తద్వారా కడుపు నిండినట్టుగా అనిపించి తొందరగా ఆకలి వేయదు. దీనివలన మన శరీర బరువు కూడా ఈజీగా తగ్గుతుంది అని నిష్ణాతులు తెలుపుతున్నారు.

### ఇందులో లభించే విటమిన్లు... ఆరోగ్య ప్రయోజనాలు...

ఈ తాటి ముంజలలో విటమిన్ ఏ, బి, సి, కె, జింక్, ఐరన్, ఇనుము, క్యాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, న్యూట్రిషన్ అధికంగా ఉంటాయి. శరీరంలోని చక్కెర శాతాన్ని ఇవి సమతుల్యం చేస్తాయి. చికెన్ ఫాక్స్ తో బాధపడేవారు వీటిని తింటే శరీరంలో వేడి తగ్గి శరీరంలో దురద, మంట బాధ కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇవి శరీరంలో టాక్సీన్లను బయటకు తొలగిస్తాయి. వీటిలో తక్కువ మొత్తంలో క్యాలరీలు ఎక్కువ శాతంలో శరీరానికి కావలసిన ప్రోటీన్స్ ఉంటాయి. పోషకాలు, జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. తాటి ముంజలు తినటం వలన తీసుకున్న ఆహారం సక్రమంగా జీర్ణం అయ్యి గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరంగా ఉండే ఉదర సంబంధిత సమస్యలను చాలా వరకు తగ్గిస్తాయం టున్నారు. అంతేకాకుండా మలబద్ధక సమస్యతో బాధపడేవారు తాటి ముంజలను జ్యూస్ లాగా చేసుకుని తీసుకుంటే మంచి ఫలితాలను చూడవచ్చు అని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఎండ వేడిమి, వడదెబ్బ బారిన పడకుండా ఇవి మనల్ని కాపాడతాయి. వేసవిలో వచ్చే తాటి ముంజలని రోజు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా లివర్ సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చనీ తెలుపుతున్నారు. ఇందులో సమృద్ధిగా లభించే పొటాషియం శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పనిచేస్తుందంట. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన వేసవిలో ఇవి శరీరానికి చాలా మంచిదంటున్నారు. ఈ వేసవిలో శరీరానికి జ్యూస్ లు కూల్డ్రింకుల కంటే ముంజలే ఎంతో శ్రేయస్కరం అని అంటున్నారు సైంటిస్టులు.ఇవి శరీరాన్ని డిహైడ్రేషన్కు గురి కాకుండా చూస్తాయనీ, అలాగే శరీరంలోని గ్లూకోస్ స్థాయిని పెంచి శరీరాన్ని కూల్ గా ఉండేలాగా కూడా చూస్తాయి. తాటి ముంజల్లో ఫైబర్ కంటెంట్, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటంతో ఇవి బీపీని అదుపులో ఉంచుతాయి. అంతేకాకుండా కొలెస్ట్రాల్ని తగ్గిస్తాయి, ముంజల్లో ప్రోటీన్స్, మినరల్స్ కూడా ఎక్కువే. ముఖ్యంగా పిల్లలకు, వృద్ధులకు, ముంజలు తినిపించడం ఎంతో ఆరోగ్యకరమని అంటున్నారు వైద్యులు. వీటిలోని పొటాషియం శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించేటందుకు సహాయపడుతుంది. ఇది మన శరీరంలోని క్యాన్సర్ కణాలను నిర్మూలిస్తుంది. తద్వారా మనకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఆరు అరటిపండ్లలోని పొటాషియం ఒక్క దాటి ముంజలో ఉంటుందంటే నమ్మశక్యం కాదు కదా... ఖచ్చితంగా నమ్మాలి ఆరు అరటిపండ్లలోని పొటాషియం ఒక్క తాటి ముంజలోనే ఉంటుంది. సమ్మర్లో ఈజీగా అలసిపోతుండటం సహజం. అలాంటప్పుడు శరీరానికి తక్షణ శక్తి కోసం ముంజలు తినటం చాలా మంచిది. గర్భవతులకు వాంతులు, వికారంగా ఉండటం వంటివి కామన్. అలాంటప్పుడు ముంజలు తినటం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు అని వైద్యులు సలహాలు ఇస్తా ఉంటారు.ఇవి హెల్త్ కి చాలా మంచిదని క్లుప్తంగా చెప్పవచ్చనీ తెలుపు తున్నారు.తాటి ముంజలను కామన్ గా పొట్టు తీసి తింటూ ఉంటారు. కాకపోతే ఆ పొట్టులో కూడా ఎన్నో ప్రోటీన్స్ ఉన్నాయని సైంటిస్టులు చెబుతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు పొట్టుతోనే ముంజలు తినటం వలన షుగర్ ని కంట్రోల్ లో ఉంచుకోవచ్చ%శీ%ట. ఇవి శరీరంలోని న్యూట్రిషన్స్ బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి.



### ముఖకాంతికి తాటి గుజ్జు...

తాటి ముంజలను గుజ్జుగా చేసి ముఖానికి అప్లై చేస్తే ముఖం కాంతివంతంగా మెరుస్తుందనీ, ముఖంపై వచ్చే చెమటకాయలను ఈ ఫేస్ ప్యాక్ తో మర్దన చేసుకుంటే నయం చేసుకోవచ్చని డాక్టర్లు తెలుపుతున్నారు. ఎన్నో విధాలుగా ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్న తాటి ముంజల విశిష్టతను ప్రత్యేకతను తెలుసుకున్న జనాలు వాటిపై మక్కువ చూపెడుతున్నారు.